రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో 'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com





ఆదివారం | 1-3-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 606 పేజీలు: 2 వెల : రూ.7

# 19 కోట్లతో కందుకూరు శివారు ప్రాంతాలకు.. తాగునీరు

- ✳ టెండర్లు పూర్తి.. త్వరలోనే పనులు మొదలు
- ✳ ప్రతి ఇంటికీ సంక్షేమం.. కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ✳ ప్రజాసేవలో చంద్రబాబు నిరంతర శ్రామికుడు
- ✳ అయినా వైసీపీ విమర్శలు దారుణం
- ✳ ఆ పార్టీనేతల వ్యవహారశైలిలో ఇంకా మార్పు రాలేదు
- ✳ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- ✳ కందుకూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే




**కందుకూరు, ఫిబ్రవరి 28 (జాతీయవార్త):** పట్టణ పురపాలక సంఘ పరిధిలోని శివారు ప్రాంతాలలో తాగునీటి సరఫరా కోసం అమృత్ 2.0 పథకం ద్వారా 19 కోట్ల రూపాయలతో త్వరలో పనులు ప్రారంభం కాబోతున్నట్లు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు వెల్లడించారు. అందుకు సంబంధించి టెండర్లు కూడా పూర్తయ్యాయని తెలిపారు. పోతురాజుమిట్ట ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఇక్కడే ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా, పట్టణంలోని 12వ వార్డు పోతురాజుమిట్ట ప్రాంతంలో ఎమ్మెల్యే శనివారం పింఛన్లు పంపిణీ చేశారు. దాదాపు 25 మంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పింఛన్ల మొత్తాన్ని అందజేశారు. వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్నాయి, ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేస్తున్నారా, సైడ్ కాలవలు ఎన్ని రోజులకు ఒకసారి శుభ్రం చేస్తున్నారు, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా... అంటూ స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మార్చి ఒకటవ తేదీ ఆదివారం కావడంతో, ఒకరోజు ముందుగానే పింఛన్లను అందిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల కళ్లల్లో సంతోషాన్ని చూస్తున్నానని, వారి ఆశీస్సులు కూటమి ప్రభుత్వంపై మెండుగా ఉన్నాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పింఛన్ ఏడాదికి 250 రూపాయలు చొప్పున మాత్రమే పెంచిన విషయాన్ని గుర్తుచేస్తూ.... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచినట్లు తెలిపారు. దివ్యాంగులు పింఛన్ 3 నుంచి 6 వేలకు, శాశ్వత వైకల్యం ఉన్నవారి పింఛన్ 15వేల రూపాయలకు పెంచడం పట్ల ఆయా కుటుంబాలు సంతోషంగా ఉన్నాయని నాగేశ్వరరావు అన్నారు. అభివృద్ధి సంక్షేమాన్ని జోడెడ్ల సవారిలాగా ముఖ్యమంత్రి ముందుకు తీసుకు వెళుతున్నారని చెప్పారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని చంద్రబాబు నాయుడు నెరవేర్చారని, ప్రజలంతా కూటమి పాలన పట్ల సంతోషంగా ఉన్నారని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించే విధంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుంటే, వైసీపీ నేతలు విమర్శలు చేస్తుండటం దారుణమని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. ప్రజలు వారిని 11 సీట్లకు పరిమితం చేసినా, వారి వ్యవహార శైలిలో ఇంకా మార్పు రాలేదని విమర్శించారు. ఈసారి ఆ 11 కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో విధ్వంసం సృష్టించేలా, కులాలు మతాల మధ్య గొడవలు రేపి హింసా వాతావరణాన్ని ప్రేరేపించేలా వైసీపీ నేతల ప్రవర్తన ఉందన్నారు. కానీ చంద్రబాబు ముందు వారి ఆటలు సాగవన్నారు. తెలుగుదేశం, బిజెపి జనసేన పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం గురించి మాత్రమే తాము ఆలోచన చేస్తున్నామని చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతున్న స్థానిక టిడిపి నాయకుడు జక్కుల మల్లికార్జున ఇంటికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు వెళ్లి పరామర్శించారు. అంతకుముందు టిడిపి నాయకుడు తానికొండ ప్రవీణ్ కొత్తగా కొనుగోలు చేసిన కారును స్థానిక టిడిపి కార్యాలయం నుంచి పోతురాజుమిట్ట వరకు ఎమ్మెల్యే స్వయంగా డ్రైవ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యేకు వార్డు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు మోసంగి ప్రసాద్, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, చిలకపాటి మధు, పోకూరి రాంబాబు, చదలవాడ కొండయ్య, షేక్ రూబీ, వడ్డేళ్ళ రవిచంద్ర, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, షేక్ సలాం, భాష, మంగపాటి శ్రీనివాసరావు, కోటాపురి శ్రీను, చెమిడిగుంట రాజశేఖర్, జక్కుల శ్రావణ్ కుమార్, తన్నీరు రాజశేఖర్, సయ్యద్, బాబా, మేరీ భాష, కొత్తూరు వెంకట సుధాకర్, మురారి శెట్టి వెంకట సుధీర్, తానికొండ శ్రీను, అన్ని వార్డుల అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.











జాతీయ

# వార్త

తెలుగు దిన పత్రిక

ప్రకాశం




## సంగమేశ్వరం రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు విడుదలకు పరిపాలనా అనుమతులు

**ఒంగోలు, ఫిబ్రవరి 28 (జాతీయవార్త):** సంగమేశ్వరం రిజర్వాయర్ నిర్మాణ పనుల కోసం రూ.166.40 కోట్లు విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసినందుకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం చెన్నిపాడు గ్రామం సంగమేశ్వర దేవాలయం సమీపంలో పాలేరు నదిపై రిజర్వాయర్ నిర్మాణ పనుల కోసం సాస్కి నిధులు రూ.166.40 కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నిమ్మల రామానాయుడుకి మంత్రి డిఎస్ బీవీ స్వామి పత్రిక ప్రకటలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డీఎస్ బీవీ స్వామి మాట్లాడుతూ సంగమేశ్వరం రిజర్వాయర్ ద్వారా కొండపి నియోజకవర్గంలో 9500 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు 60 గ్రామాలకు త్రాగునీరు అందుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రిజర్వాయర్‌ను పూర్తి చేసి కొండపి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.



## ఏసీబీకి చిక్కిన గుడ్లూరు వీఆర్వో

**గుడ్లూరు, ఫిబ్రవరి 28 (జాతీయవార్త):** 20వేలు లంచం తీసుకుంటూ విఆర్ఓ చలమారెడ్డి ఏసీబి కి పట్టుబడిన సంఘటన మండల కేంద్రమైన గుడ్లూరులో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... గుడ్లూరుకు చెందిన మాధవరెడ్డి ప్రాపర్టీ సర్టిఫికెట్ కోసం రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా 20 వేల రూపాయలు లంచం ఇస్తే సర్టిఫికెట్ ఇస్తామని గుడ్లూరు విఆర్ఓ చలమారెడ్డి డిమాండ్ చేశాడు. లంచం ఇవ్వడానికి ఇష్టపడని మాధవరెడ్డి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో విఆర్ఓను పట్టుకోవడానికి పథకం రచించారు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం మాధవ రెడ్డి 20,000 ఇస్తాను గుడ్లూరు పట్టణంలోని ఒక షాపుకు రావాలని చలమారెడ్డికి ఫోన్ చేశాడు. దీంతో చలమారెడ్డి ఆ నగదును కవర్‌లో పెట్టి టేబుల్ కింద పెట్టాలని సూచించాడు. మాధవరెడ్డి అలాగే చేశాడు. బస్టాండ్ సెంటర్లో ఉన్న చలమారెడ్డి షాపునకు వెళ్లి ఆ నగదు తీసుకుంటుండగా అక్కడ కాపు కాసి ఉన్న ఏసీబీ అధికారులు దాడి చేసి చలమారెడ్డిని అదుపులోకి తీసుకుని నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయానికి వీఆర్వోను తీసుకెళ్లి విచారిస్తున్నారు

## పేద మహిళకు కుట్టు మిషన్ పంపిణీ



**కందుకూరు, ఫిబ్రవరి 28 (జాతీయవార్త):** కందుకూరు పట్టణంలో శనివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముస్లిం మైనారిటీ అధికార ప్రతినిధి శేఖర్ రఫీ ఆధ్వర్యంలో టైలర్స్ డేవేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా షేక్ రఫీ (జీన్స్ టైలర్) నిరుపేద మహిళ టైలర్‌కు ఉచితంగా మిషన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలో పలువురు టైలర్లు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పొలం పరిశీలన



**గుడ్లూరు, ఫిబ్రవరి 28 (జాతీయవార్త):** నెల్లూరు జిల్లా రైతు సాధికార సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కే. కన్నయ్య గుడ్లూరు మండలం పాజర్ల గ్రామంలోసాగు చేస్తున్న మీరబీ మోడల్ వరి సాగు బహుళ పంటల ద్వారా సాగు చేస్తున్న ఏటీఎం, ఆ గ్రేడ్ మోడల్స్ నువ్వు సాగును ప్రకృతి వ్యవసాయం సిబ్బంది తో కలిసి పరిశీలించి రైతులకు సూచనలు చేవారు. ఈ కార్యక్రమం లో రీజినల్ టెక్నికల్ కోర్డినేటర్ రవిచంద్ర ప్రసాద్, సునీత, రేవతి, సిబ్బంది పాల్గొన్నారు.

## చాగొల్లులో రాజశేఖర్ జన్మదిన వేడుకలు

**ఉలవపాడు, ఫిబ్రవరి 28 (జాతీయవార్త):** ఉలవపాడు మండలం చాగొల్లు గ్రామంలో గ్రామ సర్పంచ్ లేళ్ళపల్లి లతా చంద్రశేఖర్ పెద్ద కుమారుడు లేళ్ళపల్లి రాజశేఖర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి నెల ఒక నిరుపేద కుటుంబానికి నెలకు సరిపడి నిత్యవసర సరుకులు, ఆ కుటుంబానికి ఆరోగ్యపరంగా మందులు కొరకు రూ.2000 ఆర్థిక సాయం వారి వంతుగా వారి కుటుంబ, తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కుటుంబీకులు అందిస్తున్నారు.



# బాధ్యతగా పని చేయండి

- ప్రజలను ఇబ్బంది పెట్టవద్దు
- సచివాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి
- సచివాలయ సిబ్బంది తీరుపై ఎమ్మెల్యేకి ఫిర్యాదు
- సిబ్బందిపై ఎమ్మెల్యే మండిపాటు



**కందుకూరు, ఫిబ్రవరి 28 (జాతీయవార్త):** కందుకూరు పట్టణం శ్రీరామనగర్ కాలనీలో గల స్వర్ణ వార్డు సచివాలయం-9 ను శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, ఎవరెవరు ఏ విధుల్లోకి వెళ్లారో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ సిబ్బందిపై తీవ్రంగా మండిపడ్డారు. సచివాలయ సిబ్బంది పనితీరుపై స్థానికుల నుంచి ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్టిఫికెట్లు, ఇతర పనులకోసం వచ్చిన వారికి నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. సమయపాలన కూడా పాటించడం లేదన్నారు. ప్రతి ఉద్యోగి బాధ్యతతో పనిచేయాలని, లేకుంటే వెళ్లిపోవాలని సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. మరోసారి ప్రజల నుంచి ఫిర్యాదులు వేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, టిడిపి నాయకులు చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, కోటపూరి శ్రీను, మోసంగి ప్రసాద్ తదితరులు ఉన్నారు.



## ఇండియన్ టుబాకో కంపెనీలో భారీ అగ్ని ప్రమాదం

**టంగుటూరు, ఫిబ్రవరి 28 (జాతీయవార్త):** టంగుటూరు కొండపి రోడ్డు లోని ఇండియన్ టొబాకో ట్రేడర్స్ ( జి పి ఐ లీజు కంపెనీ) లో శనివారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. అగ్ని ప్రమాద సమాచారం తో టంగుటూరు పోలీస్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాద ప్రాంతానికి చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నాలు చేపట్టారు. పొగాకు గోడౌన్ కావడంతో మంటలు భారీగా ఎగసి పడడం పెద్ద పెద్ద శబ్దాలతో అప్రాంతం దట్టమైన పొగ కమ్ముకుంది. ఇటీవలనే జరుగుమల్లి మండలం బిట్రగుంట పరిధిలో ఉన్న బి కే టి పొగాకు గోడౌన్ అగ్నికి ఆహుతి అయింది. పోలీస్ లు అగ్నిమాపక శాఖ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



## గుడ్లురు నీలకంఠేశ్వర స్వామి ఆలయానికి

# రూ.5,01,116 విరాళం

**గుడ్లూరు, ఫిబ్రవరి 28 (జాతీయవార్త):** గుడ్లూరు గ్రామానికి చెందిన ప్రముఖ బట్టల వ్యాపారి కీర్తిశేషులు వేముల బాబురావు ధర్మపత్ని రమాదేవి కుమారుడు వేముల వంశీకృష్ణ ధర్మపత్ని శ్రీకన్య బెంగుళూరులో వృత్తిరీత్యా సాఫ్ట్వేర్ ఉద్యోగం నిర్వహిస్తున్నారు. శనివారం గుడ్లురు లో వారి నూతన ఇంటి శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసినారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వంశీకృష్ణ పునర్నిర్మాణంలో ఉన్న నీలకంఠేశ్వర స్వామి ఆలయానికి తమ వంతు సహాయ సహకారాలు అందించమని అడుగగా వెంటనే వంశీకృష్ణ స్పందించి బెంగుళూరు లో తాను భాగస్వామిగా నిర్వహిస్తున్నటువంటి కాగ్నివేరా ఐటి సొల్యూషన్స్ కంపెనీ పేరుమీద 5,01116/- రూపాయల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు వంశీకృష్ణ దంపతులను శాలువతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ కుటుంబ సభ్యులు, ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## అంక భూపాలపురంలో పింఛన్ల పంపిణీ



**వలేటివారిపాలెం, ఫిబ్రవరి 28 (జాతీయవార్త):** మండలంలో గల అంక భూపాలపురం రామచంద్రాపురం ఎన్టీఆర్ భరోసా ముందస్తు పింఛన్లు కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు పెగడ మోహన్ కుమార్ సిరిగిరి కొండారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు బిరుదుల రవీంద్ర కుమార్, దొద్దుగుంట రత్నారెడ్డి, సిరిగిరి పద్మ, సచివాలయ సిబ్బంది బాలకృష్ణ నాయుడు, అల్లా బాషా గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**ఉలవపాడు, ఫిబ్రవరి 28 (జాతీయవార్త):** ఉలవపాడు మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఒకరోజు ముందుగానే సచివాలయ సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇళ్లకే వెళ్లి పెన్షన్ల సొమ్మును అందజేశారు. మండల కేంద్రమైన ఉలవపాడులో కొత్తూరు, పాతూరు లో మైనార్టీ నాయకులు పెన్షన్లు పంపిణీ చేశారు. వీరితోపాటు వివిధ ప్రాంతాలలో సచివాలయ సిబ్బంది తెలుగు తమ్ముళ్లు పెన్షన్లు పంపిణీ చేశారు.



## భీమవరంలో జాతీయ సైన్స్ దినోత్సవం

**ఉలవపాడు, ఫిబ్రవరి 28 (జాతీయవార్త):** భీమవరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు, సైన్స్ ఉపాధ్యాయులు మేడికొండ భాస్కర్ దార్ల అంకయ్య ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు పాల్గొని సుమారు 40కి పైగా అంశాలలో ప్రాజెక్టులను ఉంచారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివరాం శ్రీధర్ మస్తాన్వలి చిట్టిబాబు, హేమలత, సుబ్బారావు, సిబ్బంది హనుమంతరావు, బుజ్జీలు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546